www.suryaa.com

నేటి దినపత్రిక సూర్య

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 29 జనవరి 2026 పేజీలు 10

### వెంకటాద్రి నగర్ థీమ్ పార్క్‌కు

# అన్ని మౌలిక వసతులు

**సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ, జీహెచ్ఎంసీ అధికారులు**



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రి నగర్ కాలనీలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన థీమ్ పార్క్ సుందరికరణ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, వెంకటాద్రి నగర్ థీమ్ పార్క్?ను అన్ని హంగులతో, అన్ని రకాల మౌలిక వసతులతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పార్క్ సుందరికరణ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.వాకింగ్ ట్రాక్ నిర్మాణం ద్వారా పిల్లలు, పెద్దలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే పిల్లల ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు పార్క్?ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.వెంకటాద్రి నగర్ పచ్చని చెట్లతో విరాజిల్లాలని,

మిగతా 2లో

## అభివృద్ధి, కాలనీల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- పెరుగుతున్న జనాభాకనుగుణంగా మౌలిక సదుపాయలు కల్పించాలి
- పద్మావతీ కాలనీలో సమస్యలపై చర్చా కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పద్మావతీ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తమ కాలనీ సమస్యలపైన నిర్వహించిన చార్చ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని కాలనీలో సమస్యలను అడిగి తెలుసకున్నారు. దానిలో కాలనీలో అక్కడక్కడ కరెంట్ సమస్య, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కుక్కల సమస్య, సిసి కెమెరాల సమస్య లాంటివి ఉన్నాయని, ముఖ్యంగా రోడ్డు నెంబర్ – 1 నుండి 3 వరకు పూర్తిగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని నూతన రోడ్లు వేయాలని కోరారు. కాలనీకి నూతన ట్రాన్స్‌ఫర్ కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. కరెంటు సమస్యలేకుండా మరొక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయిస్తానన్నారు. రేడియో స్టేషన్ దగ్గర రోడ్డు మార్గానికి,రోడ్డు విస్తరణకు కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రతి సమస్య పైన నాకు అవగాహన ఉందని త్వరలోనే ప్రతి ఒక్కటి పరిష్కరిస్థానని, కాలనీలో నూతన రోడ్లకు మంజూరు చేయిస్ధానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, మధుగౌడ్, నవీద్, కొంకిమళ్ల కిషోర్‌కుమార్, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రావు, కోశాధికారి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సయ్యద్ జాహీద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మున్సిపల్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఎక్కడ
- గతంలో 34 శాతం అమలు
- ప్రస్తుతం 28 శాతకు తగ్గింపు
- రాహుల్ గాంధీ వాగ్దానం అమలు చేయాలి
- కోర్టు తీర్పు వచ్చేవరకు ఆగని ప్రభుత్వం
- బీసీలను రాజకీయంగా అణిచివెట్టేందుకు కుట్రలు
- విద్యార్థుల ఫీజులతో చెలగాట మొద్దు
- బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాహుల్ గాంధీ వాగ్దానం ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించడం బీసీల గొంతు కోయడమే అవుతుందని బీసీ జేఏసీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ త్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షతన , జాతీయ ఉపాధ్యక్షులు బుజ్జసత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం విద్యార్థి వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్ సమన్వయం తో జరిగిన మీడియా సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేని ప్రభుత్వం హైకోర్టు తీర్పు వచ్చేంతవరకైనా ఆగాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో సైతం 42 శాతం అని 17 శాతానికి రిజర్వేషన్లు పరిమితం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం గత ప్రభుత్వంలో ఇచ్చిన 34 శాతం కంటే 28 శాతానికి తగ్గించడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జరగబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో నైనా వాగ్దానం ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీల్లో చైతన్యం వచ్చిందని, ప్రభుత్వం పై తిరగబడక ముందే ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. లేకుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కీముతో ప్రభుత్వం చలగాటమాడుద్దొని అన్నారు. స్కీమును ఎత్తివేయాలని చూస్తే ప్రభుత్వం అంతు చూస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు అనంతయ్య, రాజేందర్, రాజు నేత, మోడీ రాందేవ్, శివయ్య, కుమార్ యాదవ్, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు

# దేశీయ ఐక్యత కళాత్మక కలయిక సాంస్కృతిక సంగమం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : దేశీయ ఐక్యత కళాత్మక వ్యక్తీకరణల కలయికగా సాంస్కృతిక సంగమం నిలుస్తుందని సీనియర్ ఐఏఎస్ జయేష్ రంజన్ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సిడి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సాంస్కృతిక సంగమం రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయేష్ రంజాన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యూజిలాండ్ లో ఒక తెగకు చెందిన సాంస్కృతిని అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు. ప్రజా గాయనీ విమలక్క మాట్లాడుతూ .. ఆదివాసి సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాజిక వేత్త పృధ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. సభకు ముందు తెలంగాణకు చెందిన సాంప్రదాయ జానపద కళల ప్రదర్శనలు న్యూజిలాండ్ తెగ కు చెందిన ప్రసిద్ధ మావోరీ హకా, గుస్సాడీ, బంజారా , కథక్ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి న్యూజిలాండ్ ప్రతినిధుల బృందం తిలకించారు. కార్యక్రమంలో పృధ్వీరాజ్ , విమలక్క తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాద్రి నగర్ థీమ్ పార్క్‌కు అన్ని మౌలిక వసతులు



*మొదటిపేజీ తరువాయి...* కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన వాతావరణానికి చెట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పార్క్?లో పూలు, పండ్లు మరియు ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కలు నాటి వాటి పరిరక్షణకు వెంకటాద్రి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకరించాలని కోరారు. వెంకటాద్రి నగర్?ను రాష్ట్రంలోని ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేయాలంటే అందరూ ఐకమత్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ శ్రీదేవి, మాజీ కౌన్సిలర్లు రఘుపతి రెడ్డి, రవీందర్ రావు, నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మాణిక్యాలరావు, బంగారాజు, సత్యనారాయణ, నరేందర్ బల్లా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి నగర్ నాలా విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాలా విస్తరణ పనుల్లో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన నిర్మాణాలను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శనివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎస్ యన్ డిపి ఇంజనీరింగ్ విభాగం చీఫ్ ఇంజనీర్ శ్రీలక్ష్మీ, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, నాలాల విస్తరణ పనుల ద్వారా ఏళ్ల తరబడి కొనసాగుతున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ధరణి నగర్ కాలనీలో గతంలో ప్రారంభించి మధ్యలో నిలిచిపోయిన నాలా విస్తరణ పనులను కాలయాపన లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు వర్షాకాలం వస్తే కాలనీ వాసులు నిద్రలేని రాత్రులు గడిపే పరిస్థితి ఉండేదని గుర్తు చేసిన ఆయన, ప్రస్తుతం చేపడుతున్న నాలా విస్తరణ పనుల వల్ల లోతట్టు ప్రాంతాలు, ముంపు ప్రాంతాలకు గణనీయమైన ఉపశమనం లభించిందన్నారు. భవిష్యత్తులో వరద సమస్య పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా ఇరిగేషన్, ఎస్ యన్ డిపి విభాగాల మధ్య సమన్వయం లోపం కారణంగా చెరువుల సుందరీకరణ, నాలా విస్తరణ పనుల్లో జాప్యం చోటుచేసుకుందని పీఏసీ చైర్మన్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో శంకుస్థాపన చేసిన నాలా విస్తరణ పనులు 8 మీటర్ల వరకు మాత్రమే పూర్తి చేసి



నిలిపివేశారని, ప్రస్తుతం 20 నుంచి 40 మీటర్ల వరకు పొడిగించాలన్న పేరుతో పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఈ విధమైన జాప్యం సహించబోమని, పెండింగ్?లో ఉన్న అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నాలా విస్తరణ పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని, అలాగే నీటి ప్రవాహం సాఫీగా సాగేలా లెవల్స్?ను ఖచ్చితంగా నిర్ధారించుకొని పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలానికి ముందే పనులు పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నాలా విస్తరణ పనులపై ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, తప్పకుండా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ పీవీ రావు, డిఈ దీరజ్, ఏఈ పవన్, స్థానిక నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాశినాథ్ యాదవ్, హరినాథ్, నరేందర్ బల్లా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిసిన కౌలె జగన్నాథం

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేయాలని కోరుతు వినతి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలంగాణ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఈ విషయంపై చట్ట సభలలో చర్చించి బిసిల 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేయాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. అదే విధంగా విశ్వకర్మలకు కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని జగన్నాదం కోరారు. స్పందించిన కవిత బిసిల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని జగన్నాదం తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర గౌరవ సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్‌ల ఆధ్వర్యంలో ''ఆరైవ్-ఆలైవ్'' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీస్, వాసవి ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం లంగర్‌హౌజ్‌లోని ఇబ్రహీంబాగ్‌లోని వాసవి ఇంజినీరింగ్ కళాశాలలోని ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ ఆడిటోరియంలో "ఆరైవ్- ఆలైవ్" అనే భారీ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 3.00 గంటలనుంచి 4.00 గంటలవరకు నిర్వహించిన అవగాహన సదస్సులో సుమారు 600 మందికిపైగా విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమీషనర్ డి. జోయల్ డేవీస్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై తగిన అవగాహన కల్పించేందుకుగాను ప్రతి ఇంటికి,ప్రతి సంస్థకు చేరాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర డి.జి.పి.గారు "ఆరైవ్-ఆలైవ్" ఉధ్యమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన చెప్పారు. గత ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 8వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ప్రాథమిక భద్రతా నియమాలు పాటించడంద్వారా వీటిలో 70నుంచి 80శాతంవరకు మరణాలను సులభంగా నివారించవచ్చన్నారు. ఏదుటివారు పొరపాటు చేసినా ప్రమాదం జరుగకుండా మనల్ని మనం ఏలా కాపాడుకోవాలనే డిఫెన్సివ్ డ్రైవింగ్ మెళకువలను, ఒక ప్రమాదంవల్ల ఆ కుటుంబం ఏదుర్కొనే ఆర్థిక,సామాజీక ఇబ్బందులను విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ డి.సి.పి. బి.కె. రాహుల్ ప్రసంగిస్తూ రహదారులు ప్రజలందరి ఉమ్మడి ఆస్తిఅని,ప్రతి పౌరుడికి సమానమైన భద్రత కల్పించడానికి ట్రాఫిక్ నిబంధనలు రూపొందించబడ్డాయని ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.వి.రమణ,అడిషనల్ డి.సి.పి. సిహెచ్. వేణుగోపాల్‌రెడ్డి, కళాశాల కో-ఆర్డినేటర్ పి. వేంకటేశ్వర్‌రావుతోపాటు ఇతర ట్రాఫిక్ అధికారులు,విద్యార్థులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు మెరుగైన జీవితం కోసం ఐద్వా పోరాటం!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఐద్వా అధ్యక్షురాలిగా పీకే శ్రీమతి, ప్రధానకార్యద ర్శిగా కనినిక ఘోష్ బోస్, కోశాధికారిగా తపసి ప్రహరాజ్ ఎన్నికయ్యారు. ఐద్వా 14వ జాతీయ మహాసభల ముగింపు వేడుకల్లో ఈ కమిటీని ప్రకటిచారు. అనంతరం విలేకరుల సమేశం జరిగింది. ఉపాధ్యక్షులు,కార్యదర్శులు ,అసిస్టెంట్ సెక్రటరీలను ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు మెరుగైన జీవితం కోసం నేటి మహిళలు పోరాట మార్గంలో నడవాలని ఐద్వా జాతీయ జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి అన్నారు. ఐద్వా మహాసభల్లో జాతీయ అధ్యక్షురాలుగా ఆమె తిరిగి ఎన్నికయ్యారు.ఫిబ్రవరి 12 న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు ఐద్వా మద్దతు ఇస్తుందని .ఐద్వా ప్రధానకార్యద ర్శి కొనినిక్ ఘోష్ బోస్ పేర్కొన్నారు.రాజకీయ , మత ,ఆర్థిక విషయాల పరంగామహిళలపై జరుగుతున్న అణిచివేత పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. మహిళల హక్కులు సంక్షేమం కోసం ఐద్వా పనిచేస్తుందని అన్నారు.

# చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడితే పి.డి.యాక్ట్ తప్పదంటూ రౌడీషీటర్లను హెచ్చరించిన సికింద్రాబాద్ జోన్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ జోన్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ,నేరాలను అరికట్టేందుకుగాను సికింద్రాబాద్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి బుధవారం అంబర్‌పేట్‌లోని డి.సి.పి. కార్యాలయ ఆవరణలో " యాక్టివ్-ఇన్ యాక్టివ్ రౌడీషీటర్ల"కు ప్రత్యేక కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ సమాజంలో అశాంతిని సృష్టించినా,సెటిల్మెంట్లు లేదా ఇతర నేర కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. నేర పూరిత జీవితాన్ని వదిలిపెట్టి, బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని, సత్‌ప్రవర్తనతో మెలగాలని,పదే పదే నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడమేగాకుండా, అవసరమైతే వారిమీద పి.డి. యాక్ట్‌ను నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోన్ పరిధిలోని అన్ని డివిజన్ల ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# అగర్వాల్ సమాజ్ రెండో కేంద్ర కమిటీ సమావేశం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :అగర్వాల్ సమాజ్ తెలంగాణ రెండో కేంద్ర కమిటీ సమావేశం అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అధ్యక్షతన రాఘవ్ రత్న టవర్స్ లోని సొసైటీ సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. సమావేశానికి హాజరైన సభ్యులందరికీ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా స్వాగతం పలికారు. సమాజం ఇప్పటివరకు చేసిన కృషిని హైలైట్ చేస్తూ రాబోయే కార్యకలాపాల గురించి సమాచారం ఇచ్చారు.

వికాస్ కుమార్ కేశన్ గత సమావేశ కార్యకలాపాలను సమర్పించారు. దీనిని హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. సొసైటీ నిర్వహించిన ఏఎస్ టి సూపర్ సింగర్స్ కార్యక్రమానికి ప్రశంసలు లభించాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ డాక్టర్ దిలీప్ పన్సారీ, వైస్ చైర్మన్ మహేంద్ర అగర్వాల్, అశోక్ జిందాల్ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలం కమిటీ చైర్మన్, కన్సల్టెంట్ అంజనీ కుమార్ అగర్వాల్ శ్రీశైలంలోని సొసైటీ భూమితో సహా సంబంధిత అంశాలపై వివరణాత్మక సమాచారాన్ని సమర్పించారు. అగర్వాల్ సొసైటీ తెలంగాణ రెండో విందు హాల్ నిర్మాణ ప్రతిపాదనపై చర్చిస్తూ వికాస్ కుమార్ కేశన్ ఈ పథకానికి చైర్మన్ పదవిని చేపట్టాలనే కోరికను వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, వికాస్ కుమార్ కేషన్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ సీమా జైన్, కోశాధికారి అచల్ గుప్తా హాజరయ్యారు.

# అపోలో అంతర్జాతీయ హెల్త్ డైలాగ్-2026

### 'గ్లోబల్ వాయిసెస్, వన్ విజన్' తో ప్రపంచ నిపుణులు సమావేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 13వ అంతర్జాతీయ హెల్త్ డైలాగ్ జనవరి 30,31తేదీల్లోహైదరాబాద్, హెచ్ఐసీసీ--నోవోటెల్ వేదికగా జరగనుంది.రోగి భద్రత, డిజిటల్ హెల్త్, ఆసుపత్రి నిర్వహణ, క్లినికల్ ఫలితాలు వంటి అంశాలపై చర్చలు జరగనుండగా ,నైజర్, పాపువా న్యూగినియా, కాంగో దేశాల ఆరోగ్య శాఖ మంత్రులు, అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారు. అపోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీతా రెడ్డి మాట్లాడుతూ, ఏఐ, డేటా, డిజిటల్ టెక్నాలజీ మానవీయతతో కలిసితే భవిష్యత్తు ఆరోగ్య సంరక్షణ సమగ్రమవుతుంది అన్నారు. రెండో రోజు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ప్రసంగించనున్నారు. ఈ వేదిక ప్రపంచ ఆరోగ్య సమస్యలకు కొత్త దిశానిర్దేశం అందిస్తుంది అని తెలిపారు

# ప్రజల సంక్షేమం, అభివృద్ధే బీజేపీ అజెండా .. కంచి మహేందర్

### ఎన్నికల సన్నాహాల్లో బీజేపీ వేగం పెంచిన నేతలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఫతేనగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నేత కంచి మహేందర్ , పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ ఎన్నికల సన్నాహాలకు సంబంధించి కీలకంగా మారిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, కార్యకర్తల సమన్వయం వంటి అంశాలపై లోతైన చర్చ జరిగింది. ముఖ్యంగా బూత్ స్థాయి నుంచి మండల, డివిజన్ స్థాయి వరకు పార్టీని పటిష్టం చేయాల్సిన అవసరంపై ఇరు నేతలు ప్రత్యేకంగా దృష్టి సారించారు.

యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా స్పందించాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్న సమయంలో కార్యకర్తల పాత్ర కీలకమని నేతలు స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా కంచి మహేందర్



మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధే బీజేపీ అజెండా అని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు గారు పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే ఎన్నికల్లో బీజేపీకి అనుకూల ఫలితాలు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

# ఏడేళ్ల మైగ్రేన్‌కు చెక్... ఆస్టర్ ప్రైమ్‌లో ఆధునిక నాడీ చికిత్స



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సాధారణ మందులకు స్పందించని దీర్ఘకాలిక మైగ్రేన్ రోగులకు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, హైదరాబాద్ అమీర్?పేట్ లో అందిస్తున్న గ్రేటర్ ఆక్సిపిటల్ నర్వ్ బ్లాక్ వంటి ఆధునిక నాడీ చికిత్సలు ఉపశమనం కలిగిస్తున్నాయని న్యూరాలజిస్టులు తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన 36 ఏళ్ల మహిళ ఏడేళ్లుగా మైగ్రేన్?తో బాధపడగా, బ్లాక్ చికిత్స అనంతరం తలనొప్పి రోజులు గణనీయంగా తగ్గాయి. అలాగే, 28 ఏళ్ల పాలిచ్చే తల్లికి చేసిన ఈ చికిత్సతో రెండు నెలల్లోనే మైగ్రేన్ తీవ్రత సుమారు 70 శాతం తగ్గింది.సాధారణ మందులకు స్పందించని లేదా మందుల వినియోగానికి పరిమితులు ఉన్న రోగులకు ఈ ఇంటర్వెన్షనల్ చికిత్సలు ఎంతో ఉపయోగకరమని డా. వివేక్ పొట్లూరి, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ తెలిపారు. మైగ్రేన్ మహిళల్లో ఎక్కువగా కనిపించే సంక్లిష్ట నాడీ వ్యాధి కాగా, జీవనశైలి మార్పులతో పాటు గాన్ బ్లాక్స్, బోటాక్స్ వంటి చికిత్సలు కీలకమని ఆయన అన్నారు.

# సాగర్ రింగ్ రోడ్ ఫ్లైఓవర్‌కి వంగా మధుసూదన్ రెడ్డి పేరు : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సాగర్ రింగ్ రోడ్?లోని ఫ్లైఓవర్‌కు ఇటీవల ఆకస్మికంగా మరణించిన చంపాపేట డివిజన్ కార్పొరేటర్ దివంగత వంగా మధుసూదన్ రెడ్డి పేరును నామకరణం చేయాలని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ని కోరారు.బుధవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో కమిషనర్?ను మర్యాదపూర్వకంగా కలిసిన వారు, జిహెచ్ఎంసి పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిధుల మంజూరుకు గత ఐదు సంవత్సరాలుగా కౌన్సిల్ సమావేశాల్లో నిరంతరం కృషి చేసి, ప్రజల హక్కుల కోసం పోరాడిన దివంగత వంగా మధుసూదన్ రెడ్డి సేవలను గుర్తు చేశారు. అకాల మరణం చెందిన ఆయన సేవలకు చిరస్థాయి గుర్తింపుగా సాగర్ రింగ్ రోడ్?లోని ఫ్లైఓవర్?కు ఆయన పేరును నామకరణం చేయాలని వినతిపత్రం సమర్పించారు.ఈ ప్రతిపాదనపై కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే ఫ్లైఓవర్ నామకరణానికి సంబంధించిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.అదేవిధంగా ఈ ప్రతిపాదనను స్టాండింగ్ కమిటీ ముందుంచి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని గౌరవ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని కోరినట్లు తెలిపారు.

# టిఆర్ఎస్ పార్టీ పదవులు, సభ్యత్వానికి ఎం. రంగ మోహన్ రాజీనామా



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ బీఆర్?ఎస్ పార్టీకి చెందిన నాయకుడు ఎం. రంగ మోహన్ పార్టీ పదవులు సభ్యత్వానికి రాజీనామా చేశారు. కొన్ని వ్యక్తిగత కారణాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. గత ఐదు సంవత్సరాలుగా పార్టీ వివిధ బాధ్యతల్లో క్రియాశీలకంగా పనిచేసిన రంగ మోహన్, కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీష్ బాబు రావు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన రాజకీయ ప్రయాణంలో సహకరించిన బీఆర్?ఎస్ పార్టీ కమిటీ సభ్యులు, నియోజకవర్గ డివిజన్ నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.రాజీనామా అనంతరం తన భవిష్యత్ కార్యాచరణపై ప్రస్తుతం ఎలాంటి ప్రకటన చేయలేదని, పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రంగ మోహన్ రాజీనామాతో స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ ప్రారంభమైంది.

### హై9 స్టార్ పిల్లర్స్ అవార్డ్స్‌ను అందుకున్న లైఫ్ సైన్సెస్ ఎం డి సుదర్శన్ రెడ్డి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : హై9 స్టార్ పిల్లర్స్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య రంగాల్లో విశేష సేవలందించిన డిఎస్ఆర్ లైఫ్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ డి. సుదర్శన్ రెడ్డి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్. వి. రమణ చేతుల మీదుగా హై9 స్టార్ పిల్లర్స్ అవార్డ్స్ ను అందుకున్నారు. సుదర్శన్ రెడ్డి దూరదృష్టి గల నాయకత్వ లక్షణాలతో డిఎస్?ఆర్ లైఫ్ సైన్సెస్ సంస్థ నూతన ఆవిష్కరణలు, నాణ్యత , ఆరోగ్య సేవల కృషితో విశేష గుర్తింపు పొందుతున్నారని సంస్థ డైరెక్టర్ శివ కుమార్ పేర్కొన్నారు . సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు లభించిన గౌరవాన్ని తన బృందానికి అంకితం చేస్తూ, వారి సమిష్టి కృషి, అంకితభావాన్ని ప్రశంసించారు.

**IN THE COURT OF THE HON'BLE VIII ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR**
**O.P. No. 677 OF 2024**

**BETWEEN:-**

1) Gummadi Surekha W/o Late Rama Krishna, aged about:46 years, OCC: WHC 5703 (Uppal P.S), R/o 9-83, Hanuman Nagar Colony, Boduppal, Ghatkesar Mandal, Ranga Reddy District, Presently residing at Plot No. 25, D. No-11-14-304, Siri Nagar Colony, L.B. Nagar, Ranga Reddy District -500074.

**...Petitioner**

**AND**

1) Nookala Kalyan S/o Nookala Uppender aged about: 20 years, OCC: Driver of the vehicle, R/o Plot No. 41/P, Bandi Gardens, Peerzadiguda, Medipally, Medcahl Malkajgiri District-500039.
2) Nookala Uppender S/o Nookala Brahmaiah, aged about: Major, OCC: Owner of the vehicle R/o Plot No. 41/P, Bandi Gardens, Peerzadiguda, Medipally, Medcahl Malkajgiri District-5000.39.
3) The Manager, IFFCO TOKIO, S.C.B-3-R1-19, 20 Floor, Plot No. 5, HACP Colony, Kharakhana Road, Vikrampuri, Secunderabad, Telangana-500011 (vide Policy No. 1-2KX41ED9, P400 Policy MR604935 valid from: 04-11-2022 to 03-11-2017)

**...Respondents**

Please take Notice that the Petitioner herein filed the above Petition for the Accident Claim and the Respondent No.1 and 2 against you and same is coming up for your appearance and stand Posted to 27-02-2026 before the above said Hon'ble Court.

You are hereby therefore requested to appear before the above said Hon'ble Court on 27-02-2026 at 10.30. A.M. either in Person or through your Advocate, failing which, the matter will be heard and determined in accordance with the law.

**// BY ORDER OF THE COURT//**

M/s. **K.SRINIVAS REDDY**
Advocate
Plot No.25, D.No. 11-14-304
Sirinagar Colony, L.B.Nagar, Hyd.

# భవన నిర్మాణ కాంట్రాక్టర్స్ సమస్యలను పరిష్కరించాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కాంట్రాక్టర్స్ ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ ప్రింటింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో 70 జోన్ల కాంట్రాక్టర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ ఎస్ పరుశురాం రెడ్డి, అధ్యక్షుడు పి కృష్ణ కాంట్రాక్టర్లకు చెందిన 10 డిమాండ్లను ప్రభుత్వానికి తెలిపారు. సెంట్రింగ్ రేట్లును పెంచాలని, తాపీ మేస్త్రీల దళారీ వ్యవస్థను అరికట్టాలన్నారు. జిహెచ్ఎంసి అధికారులు భవనాలను కూల్చివేసే సమయంలో తమ మెటీరియల్ ను రక్షించాలన్నారు. సెంట్రింగ్ మెటీరియల్ స్క్రాప్ దుకాణదారులు కొనకుండా చట్టాలను కట్టిన తరం చేయాలన్నారు. తమకు గుర్తింపు కార్డులు జారీ చేసి 50 ఏండ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ వైద్యం అందించాలని , ప్రమాదంలో చనిపోయిన వారికి బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. తమ కార్యాలయాలకు ప్రతి జోన్లో 300 గజాలు, కేంద్ర కార్యాలయానికి వెయ్యి గజాల స్థలం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మహమ్మద్ చాంద్ పాషా, కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఆకుల ప్రవీణ్, కనకరాజు గౌడ్, ఎండి అహ్మద్, మీర్జా చౌకత్ బేగ్ , ద్విత్యాంగధరరావు తదితరులు పాల్గొన్నారు

# కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : షాపూర్ లోని నివాసంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని నూతనంగా ఏర్పాటైన కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (గాజులరామారం) వారు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం వారి కాలనీలో ఉన్న సమస్యలను కొన్నింటిని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమస్యలన్నిటిలో పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చి రెడ్డి, కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి ఉపాధ్యక్షుడు యాకూబ్ అలి, వీరేందర్, వేణుగోపాలరావు, రవికుమార్, వెంకటేష్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేసిన ట్రాఫిక్ పోలీసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిం చారు. నెంబరు ప్లేట్? లేని 44 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను నిబంధలనకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలను సీజ్? చేసి జరిమానా విధించారు. నెంబర్? ప్లేట్? లేకుండా, నిబంధలనకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిస రిగా పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహ కరించాలని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు కోరారు.

# వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) ప్రారంభం

- చేనేత వస్త్రాలతోనే మగువల అందం - పురుషుల హుందాతనం
- ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు - హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు
- చేనేత వస్త్రాలు - హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఆదరించాలన్న ఎగ్జిబిషన్ అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం-మేజర్న్యూస్ః చేనేత కార్మికులు తాము స్వయంగా తయారు చేసిన చేనేత వస్త్రాలు, హస్త కళలను నేరుగా వినియోగదారులకు అందించాలన్న ప్రధాన లక్ష్యంతో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) ముందుకు సాగుతుందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్లు పేర్కొన్నారు. నాణ్యత, నమ్మకం ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా లక్ష్యంగా, కాలనీల వాసుల ఆదరాభిమానాలు అందుకుంటుందన్నారు. వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కు కాలనీల వాసుల నుంచి మంచి స్పందన అందుతుంది. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌లో నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు అ ందుతాయనే నమ్మకంతో వనస్థలి వాసులు ఎగ్జిబిషన్‌ను సందర్శించి తమకు నచ్చిన, ఇష్టమైన వస్త్రాలు, వస్తువులను కొనుగోలు చేస్తు సందడి చేస్తున్నారని, ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనింగ్ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర వస్తువులు ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అక్బర్ అలీ, గంగాధర్‌లు తెలిపారు.



## మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అకాల దుర్మరణం దేశ రాజకీయ వేదికపై తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దురదృష్టకర ఘటన మహారాష్ట్రకు మాత్రమే కాకుండా, భారత దేశానికి తీరని లోటుగా నిలిచింది. ప్రజాసేవనే జీవిత ధ్యేయంగా తీసుకొని, అంకితభావంతో పనిచేసిన ప్రజానాయకుడిగా, సమర్థవంతమైన పరిపాలకుండిగా శ్రీ అజిత్ పవార్ ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రజల కష్టసుఖాల్లో ముందుండి, మహారాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ కఠిన సమయంలో వారి కుటుంబ సభ్యులకు ధైర్యం, శక్తిని ప్రసాదించాలని పి. రవి ప్రసాద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీలో 64 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను బుధవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సిబ్బందికి సూచించారు. కాలనీల వాసులకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీధర్, సుధీర్, బిజెపి డివిజన్ పార్టీ కార్యదర్శి కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి వినోద్ రావును అభినందించిన ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ఓసి-జేఏసీ-ఈడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులైన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే గాంధీ ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, యాదగిరి, శ్రీనివాస్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్స్ కాలనీలో డ్రైనేజీ పనులకు కార్పోరేటర్ రాగుల శంఖుస్థాపన



వనస్థలిపురం,మేజర్న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్ కాలనీ ఫేస్ - 2లో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ అశోక్‌గౌడ్, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షుడు హరీందర్‌రెడ్డి, మల్లికార్జునగర్ కాలనీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, గుంటి జంగయ్య కాలనీ నివాసి ప్రకాష్, కాలనీ అధ్యక్షులు ఐలయ్య, సెక్రటరీ సీతారామ్‌రెడ్డి, ట్రెజరర్ జోగయ్య, యల్లయ్య, అనిల్, వెంకటేష్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రం, శ్రద్ధ, కళ కలిసే స్థలం ...యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్






తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ హైటెక్స్‌లోని యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్‌లో అడుగుపెట్టగానే ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది . ఇది కేవలం ఒక వైద్య కేంద్రం కాదు. ఇక్కడ శాస్త్రం, ఖచ్చితత్వం, మానవీయత కలిసి పనిచేస్తాయి. జుట్టు పునరుద్ధరణను ఒక సౌందర్య చికిత్సగా కాకుండా, ప్రతి వ్యక్తికి ఎంతో వ్యక్తిగతమైన ప్రయాణంగా చూస్తారు. ఇక్కడ ప్రతి సంభాషణలోనూ జుట్టు పునరుద్ధరణ అనేది భవిష్యత్తును, ఆత్మగౌరవాన్ని, నమ్మకాన్ని తిరిగి నిర్మించే ప్రక్రియనే అన్న భావన స్పష్టంగా కనిపిస్తుంది.యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ వెనుక ఉన్న శక్తి వారి వ్యవస్థాపకుల దూరదృష్టినే కావడం గమనార్హం. డా. ప్రదీప్ సెఠీ, ఎండీ (ఏఐఐఎంఎస్ , న్యూఢిల్లీ), కో–ఫౌండర్ ? ఛైర్మన్, మరియు డా. అరికా బన్సాల్, ఎండీ (ఏఐఐఎంఎస్ , న్యూఢిల్లీ గోల్డ్ మెడలిస్ట్), ఫౌండర్ వీరిద్దరి అనుభవం, విజన్ కలిసి భారతదేశంలో హెయిర్ రిస్టోరేషన్ రంగానికి కొత్త దిశను చూపించాయి. నివారణ, ఖచ్చితత్వంపై ఆధారపడిన ఆలోచన ఇందుకు కారణం. జుట్టు రాలడానికి ప్రధాన కారణాల్లో ఒకటి చికిత్సను ఆలస్యం చేయడమేనని డా. ప్రదీప్ సెఠీ తెలిపారు. "చాలా మంది పురుషులు సమస్య తీవ్రమయ్యే వరకు వైద్య సహాయం తీసుకోవడం ఆలస్యం చేస్తారు. జుట్టు రాలడం సహజమనీ, తిరిగి రాదనే అపోహ ఉంది. కానీ సరైన సమయంలో నిర్ధారణ, చికిత్స తీసుకుంటే శాశ్వత నష్టాన్ని నివారించవచ్చు," అని ఆయన వివరిస్తారు. శాస్త్రానికి కళాత్మకత జతకలిసే చోటతన ఖచ్చితమైన, కళాత్మక చికిత్సా విధానాలకు పేరుగాంచిన డా. అరికా బన్సాల్ మాట్లాడుతూ "హెయిర్ రిస్టోరేషన్ ఒక శాస్త్రమే కాదు, ఒక కళ కూడా. ప్రతి వ్యక్తి కోసం హెయిర్‌లైన్, గ్రాఫ్ట్ ప్లేస్‌మెంట్, డెన్సిటీ అన్నీ ప్రత్యేకంగా ఉండాలి. మా లక్ష్యం జుట్టు పెరగడమే కాదు, సహజంగా కనిపించే నిజమైన ఫలితాలను అందించడం." అని తెలిపారు. కాగా, డా. ప్రదీప్ సెఠీ, డా. అరికా బన్సాల్‌ల పరిశోధనలపై ఉన్న గట్టి నమ్మకం వల్లే డైరెక్ట్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ టెక్నాలజీ అభివృద్ధి అయింది. నేడు ఇది ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ స్టాండర్డ్‌గా గుర్తింపు పొందింది. గ్రాఫ్ట్‌లు శరీరం వెలుపల ఉండే సమయాన్ని తగ్గించి వాటి జీవన శాతాన్ని పెంచే ఈ విధానం యూజెనిక్స్‌కు శాస్త్రీయ ఆధిక్యతను ఇస్తుంది. అనేక మంది అనుకరించినా, వ్యవస్థాపకులు శిక్షణ ఇచ్చిన కోర్ మెడికల్ టీమ్ చేతుల్లోనే ఇది సంపూర్ణంగా అమలవుతోంది. దక్షిణ భారత దేశ రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ కేంద్రం గా హైటెక్స్ ఇజ్జత్ నగర్‌లో ఏర్పాటు చేసిన యూజెనిక్స్ హైదరాబాద్ కేంద్రం అంతర్జాతీయ వైద్య ప్రమాణాలు, వ్యక్తిగత సంరక్షణకు చక్కని మేళవింపు. మొదటి కన్సల్టేషన్ నుంచి చికిత్స అనంతర ఫాలోఅప్స్ వరకు ప్రయాణం పూర్తిగా పారదర్శకంగా సాగుతుంది. రోగుల ప్రశ్నలకు ప్రాధాన్యం ఇస్తూ, అంచనాలను స్పష్టంగా తెలియజేస్తారు. వ్యవస్థాపకుల ప్రత్యక్ష పర్యవేక్షణలో సర్జన్లు, వైద్య సిబ్బంది, పేషెంట్ కేర్ కోఆర్డినేటర్లు కలిసి పనిచేయడం ఈ కేంద్రాన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది. యూజెనిక్స్‌లో చికిత్స పొందిన రోగుల అనుభవాల్లో ఒకే భావన ప్రతిధ్వనిస్తుంది . వారు కేవలం ఫలితాలతోనే కాదు, తమ మాట విన్నారని, అర్థం చేసుకున్నారని కూడా కృతజ్ఞతతో ఉంటారు. చాలామంది తమ వృత్తి, వ్యక్తిగత జీవితాల్లో ఆత్మవిశ్వాసం తిరిగి వచ్చిందని చెబుతారు. హెయిర్ రిస్టోరేషన్ అనేది కేవలం బాహ్య రూపం గురించేది కాదని డా. సెఠీ అంటున్నారు. "అద్దంలో మన ప్రతిబింబాన్ని చూసినప్పుడు కలిగే భావమే అసలైన మార్పు. ఆ బాధ్యతను మేము ఎంతో గంభీరంగా తీసుకుంటామని వివరించారు. హైదరాబాద్‌లోని యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ కేంద్రం, వైద్య నైతికత, ఆధునిక సాంకేతికత, రోగి –ముందు దృష్టికి ప్రతీకగా నిలుస్తోంది. ఏఐఐఎంఎస్ స్థాయి విజ్ఞానం, తాజా టెక్నాలజీ, నైపుణ్యంతో కూడిన చేతుల ద్వారాముఖ్యంగా మానవీయతతోఇక్కడ ప్రతి చికిత్స అమలవుతుంది. ఇదే యూజెనిక్స్‌ను విశ్వసనీయ బ్రాండ్‌గా నిలబెడుతోంది.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ (పోచమ్మ) తల్లి వార్షిక మహోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడిఏ జీడిమెట్ల డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నగర్ లో గల శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ (పోచమ్మ) తల్లి దేవస్థానంలో బుధవారం 21వ వార్షిక మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు, దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగారావు, ప్రసాద్, గోపాల్ రెడ్డి, మాల్యాద్రి, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రజలు చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నివారించాలి : సిఐ కెవి సుబ్బారావు

### కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా తొలగింపుపై ప్రత్యేక డ్రైవ్

కూకట్‌పల్లి మేజర్ న్యూస్:నిషేధిత చైనా మాంజా కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో, కూకట్?పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సీఐ కేవీ సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కూకట్‌పల్లి పోలీసులు జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చైనా మాంజా తొలగింపు చర్యలు చేపట్టారు. మూసాపేట, ప్రశాంత్ నగర్, కూకట్?పల్లి, షంషిగూడ, వివేకానంద నగర్?తో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.రోడ్లపై, విద్యుత్ స్తంభాలపై, చెట్లకు చిక్కుకున్న నిషేధిత చైనా మాంజాను పూర్తిస్థాయిలో తొలగించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజా భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, చైనా మాంజా వినియోగం వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. నిషేధిత మాంజా విక్రయాలు, వినియోగంపై ఎలాంటి సడలింపు లేకుండా కఠిన చర్యలు



తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, ఎక్కడైనా నిషేధిత మాంజా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కూకట్?పల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## శంకరమఠంలో యజుర్వేద పారాయణం నేడు



నల్లకుంట, మేజర్ న్యూస్: శ్రీ శృంగేరి శారదా పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహ సన్నిధానం వారి జన్మ నక్షత్ర(మృగశిర) సందర్భంగా నల్లకుంట లోని శంకరమఠంలో ఈనెల 29వ తేదీ గురువారం యజుర్వేద పారాయణ కార్యక్రమం జరుగుతుందని శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి బుధవారం మేజర్ న్యూస్ కు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

## విజేత ఫిలిం అవార్డును అందుకున్న దేవసేన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు ఐపీసి జాతీయ సలహాదారు డా. దేవసేన విజేత ఫిల్మ్ అవార్డును ఐఏఎస్ పార్థ సారథి, ప్రముఖ చలన చిత్ర దర్శకుడు వి.ఎన్ ఆదిత్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవసేన సితేంద్ర ఆర్ట్స్ అకాడమీ సంస్థను స్థాపించి అనేక విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు.

## వివేకానంద నగర్‌లో నూతన రాఘవి ఆసుపత్రి ప్రారంభం

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు



వివేకానంద నగర్ మేజర్ న్యూస్: వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రాఘవి ఆసుపత్రిని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాలు విస్తరించడమే లక్ష్యంగా ప్రైవేట్ రంగం ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. స్థానిక ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడంలో రాఘవి ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్య రంగంలో ఇలాంటి సంస్థలు మరింతగా ఏర్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు గార్లు పాల్గొన్నారు.

## బహుజనులే బార్ కౌన్సిల్ ఛైర్మన్ కావాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బహుజనులు బార్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ గా ఎన్నిక కావాలని మాజీ జస్టిస్ ఈశ్వరయ్య, ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ మాజీ కలెక్టర్ చిరంజీవి అన్నారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తరికొప్పుల రాజు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు ఈశ్వరయ్య, చిరంజీవులు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ కమిటీ మొత్తం 25 లో 23 స్థానాలకు పోటీ జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 వేల ఓటర్లలో 25 వేల మంది బీసీలు ఉంటారని అన్నారు. ఇందులో 80 శాతం మంది బీసీ ఓటర్లు తమ ఓట్లను వినియోగించుకున్న మనవారే బార్ కౌన్సిల్ సభ్యులవుతారని సూచించారు. బీసీలకు ఇది మంచి సువర్ణ అవకాశమని చెప్పాను. చైతన్యంతో బీసీల కే ఓటు వేయాలని వెల్లడించారు. జనవరి 31 జరిగే ఈ ఎన్నికల్లో బహుజనులే గెలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య బీసీ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ పొన్నం దేవరాజ్ గౌడ్, లాయర్ ఆంజనేయులు, జాహ్నవి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సామాజిక కార్యక్రమాలు అభినందనీయం : కొలను హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ముందు ఉండడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో చింతల్ లోని విజ్ఞాన్ సుదా హైస్కూల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం కొలను హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఉపయోగపడుతున్నాయని అన్నారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైసింగ్ తెలంగాణ పేరుతో భారతదేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీసుకెళ్తుందని అన్నారు. విద్యార్థులకు ఉత్తమైన భవిష్యత్తు ఇచ్చే విధంగా విద్యా విధానం రూపొందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ, కంటి, దంత, గుండె, స్త్రీ సంబంధిత వైద్యులు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిరు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దయాకర్, విజ్ఞాన సుధా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ సుధా, లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వినోద్ జాదవ్, గడ్డమీది బాలరాజు, సి హెచ్ నరసింహులు గౌడ్, భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రావణ్ కుమార్, లక్ష్మారెడ్డి, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల బరిలో సోషలిస్టు పార్టీ (ఇండియా)

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణలో జరిగే మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల బరిలో సోషలిస్ట్ పార్టీ (ఇండియా) తెలంగాణ బరిలో నిలుస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా నేషనల్ జనరల్ సెక్రెటరీ సందీప్ పాండే హాజరై మాట్లాడారు. రా మనోహర్ లోహియా సప్త క్రాంతి గురించి వివరించారు. సమానత్వం, సమాన విద్య , వైద్యం అందరికీ దక్కాలన్నారు. ప్రైవేటీకరణకు సోషలిస్టు పార్టీ వ్యతిరేకం అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల్లో 25% సీట్లు పేదలకు ఇవ్వాలన్నారు. మున్సిపల్ ఎన్నికలలో సోషలిస్టు పార్టీ అన్నిచోట్ల పోటీ చూస్తుందని తెలిపారు. పార్టీకి కామన్ సింబల్ వచ్చిన కారణంగా ఇండిపెండెంట్ లు తమ పార్టీ తరఫున పోటీ చేయవచ్చునని వెల్లడించారు. జెడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్లలో కూడా పోటీ చేస్తామని తెలిపారు.



పోటీ చేసే అభ్యర్థులు 9059 346260 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నేరటి ఆంజనేయులు, మహమ్మద్ వాజిద్, సెక్రటరీలు మహమ్మద్ పాషా , జిహెచ్ఎంసి ఇంచార్జ్ జ. దుర్గాప్రసాద్, ఎం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 55వ బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశం



కొంపల్లి మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 55వ బ్రహ్మోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఉదయం 10:30 గంటలకు దేవాలయ మండపంలో దేవాలయ మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దేవాలయ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు కే. బుచ్చిరెడ్డి, ఆర్. వేణు గౌడ్, కే. రవీందర్, సునీత, ఎం. విజయకుమారాచార్యులు, ఎం. శేషాచార్యులు, సంజీవరెడ్డి, చంద్రకళ, బాలమల్లు, సందీప్ కుమార్, వేద పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. అలాగే దేవాదాయ శాఖ పర్యవేక్షాధికారి కే. అంజయ్య, ఈవో జె. కృష్ణమాచార్యులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ. 1,76,084 వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. 55వ బ్రహ్మోత్సవాల నిర్వహణకు మొత్తం రూ. 10,83,787 ఖర్చు అంచనా ఉండగా, ఇప్పటివరకు రూ. 6,98,850 ఖర్చు అయినట్లు తెలిపారు. దేవాలయానికి వచ్చిన మొత్తం ఆదాయాన్ని దేవాదాయ శాఖ బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంగా రూ. 10,02,829 ఆదాయం రాగా, ఈ సంవత్సరం రూ. 80,958 అధికంగా ఆదాయం వచ్చినట్లు సమావేశంలో తెలిపారు. ఆదాయ వివరాలను వెల్లడిస్తూ, తై బజారు ద్వారా రూ. 2,95,800, స్వామివారి కట్నాల ద్వారా రూ. 3,11,568, హుండీ ద్వారా రూ. 1,76,084, ఇతరత్రా ఆదాయంగా రూ. 3,00,335 వచ్చినట్లు వివరించారు.

# ఫిబ్రవరి 12న సమ్మెకు నోటిస్ : ఏఐటీయూసీ

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12వ తేదీన చేపట్టనున్న సమ్మెకు సంబంధించి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం సమ్మె నోటిస్?ను నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ షబ్బీర్ అలీకి అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశ్రామిక వివాదాల చట్టం--1947 లోని సెక్షన్ 22, సబ్ సెక్షన్ (1) నిబంధనల ప్రకారం సమ్మె నోటిస్ ఇచ్చినట్లు తెలిపారు. 21 నవంబర్ 2025న జారీ చేసిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలుకు సంబంధించిన నోటిఫికేషన్?ను వెంటనే రద్దు చేసి, వాటి స్థానంలో గతంలో అమలులో ఉన్న 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. వేతనాల కోడ్--2019, పారిశ్రామిక సంబంధాల కోడ్--2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్--2020, సామాజిక భద్రత కోడ్--2020ల



ద్వారా కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12న చేపట్టే సమ్మెను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆశీ. యాదయ్య, బక్క మల్లేష్, పొన్నాకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో ఎస్.డి. భవానీకి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్? లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని ఎస్.డి. భవానీ పీహెచ్?డీ పట్టాకు అర్హత సాధించారు. 'గాడోలియనం-డోప్ చేయబడిన నికెల్ ఫెరైట్ నానోపార్టికల్స్ లక్షణాలపై కాల్సినేషన్ ఉష్ణోగ్రత, కూర్పు ప్రభావం' అనే అంశంపై ఆమె పరిశోధన నిర్వహించి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. పూర్ణచంద్రరావు మార్గదర్శనం వహించారు. సోల్-జెల్ ఆటో-దహన పద్ధతిలో జీడీ-డోప్డ్ నికెల్ ఫెరైట్ నానోపార్టికల్స్ సంశ్లేషణ, వాటి నిర్మాణ మరియు క్రియాత్మక లక్షణాలపై కాల్సినేషన్ ఉష్ణోగ్రత ప్రభావాన్ని అధ్యయనం చేసినట్టు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు అధిక ఫ్రీక్వెన్సీ ఎలక్ట్రానిక్స్, మాగ్నెటిక్ పరికరాలు, ఈఎంఐ షీల్డింగ్, మైక్రోవేవ్ సాంకేతికతలలో వినియోగానికి దోహదపడతాయని వెల్లడించారు. డాక్టర్ భవానీకి పీహెచ్?డీ అర్హత లభించిన సందర్భంగా గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పార్సీగుట్టలో పర్యటించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పార్సీగుట్టలో మంచినీటి సరఫరా సామర్థ్యం తక్కువగా ఉన్నదని స్థానికులు కార్పొరేటర్ సామల హేమ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జలమండలి అధికారులతో పర్యటించి, మంచినీటి సరఫరా జరుగుతున్న సమయంలో పైపులైన్లు, వాల్వులు, నీటి ప్రవాహాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేసి సమస్యకు కారణాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్థానికులకు తగిన మోతాదులో నీరు అందేలా తక్షణ చర్యలు తీసుకొని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రజల మౌలిక సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని, నీటి సరఫరా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారం చూపుతామని సామల హేమ తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జ్‌స్టోన్ ఇండియాతో పంజాబీ స్టార్ పర్మిష్ వర్మ భాగస్వామ్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వినియోగదారులకు తమ ప్రోడక్ట్ లను మరింతగా చేరువ చేసే లక్ష్యంతో బ్రిడ్జ?స్టోన్ ఇండియా ప్రముఖ పంజాబీ గాయకుడు, నటుడు మరియు యువ ఐకాన్ పర్మిష్ వర్మతో కొత్త భాగస్వామ్యం కుదిరిందని ప్రకటించింది. ఉత్తర భారత మార్కెట్లలో బ్రాండ్ అనుబంధాన్ని బలోపేతం చేయడమే ఈ సహకార ప్రధాన ఉద్దేశ్యమని బ్రిడ్జ?స్టోన్ ఇండియా డైరెక్టర్ రాజీవ్ శర్మ తెలిపారు. ఆటోమొబైల్స్ పట్ల ఆసక్తి, సురక్షిత డ్రైవింగ్?పై నిబద్ధత కలిగిన పర్మిష్ వర్మ, బ్రిడ్జ?స్టోన్ యొక్క పనితీరు, విశ్వసనీయత, భద్రత వంటి విలువలకు సరిపోతారని సంస్థ ఆయన పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా, సంగీత ఆధారిత కథనాలు, ప్రచార కార్యక్రమాలు మరియు సోషల్ మీడియా కంటెంట్?ను ఆయన సహసృష్టించనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా యువ వినియోగదారులతో మరింత లోతైన సంబంధం ఏర్పడుతుందని బ్రిడ్జ?స్టోన్ ఇండియా ఆశాభావం వ్యక్తం చేసింది.

## ప్రపంచ నంబర్1 సీలింగ్ ఫ్యాన్ బ్రాండ్‌గా క్రాంప్టన్, గ్లోబల్ వేదికపై భారత్‌కు గర్వకారణం




ఖైరతా ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశానికి చెందిన ప్రముఖ వినియోగదారుల ఎలక్ట్రికల్ బ్రాండ్ క్రాంప్టన్ ప్రపంచంలోనే నంబర్? 1 సీలింగ్ ఫ్యాన్ బ్రాండ్?గా గుర్తింపు పొందింది. ప్రపంచ ప్రఖ్యాత స్వతంత్ర మార్కెట్ పరిశోధన సంస్థ యూరోమోనిటర్ ఇంటర్నేషనల్ ఈ గుర్తింపును అందించింది. 2024 సంవత్సరానికి గ్లోబల్ రిటైల్ యూనిట్ అమ్మకాల ఆధారంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ ఘనత సాధించడం ద్వారా, భారతీయ బ్రాండ్ ఒకటి ప్రపంచ స్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకోవడం విశేషంగా నిలిచింది.85 సంవత్సరాలకు పైగా ఉన్న వారసత్వంతో క్రాంప్టన్ భారతీయ ఇంజనీరింగ్ సామర్థ్యం, తయారీ నైపుణ్యం మరియు వినియోగదారుల అవసరాలపై లోతైన అవగాహనకు ప్రతీకగా నిలుస్తోంది. పనితీరు, శక్తి సామర్థ్యం, డిజైన్?లో అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పుతూ దేశీయంగానే కాక విదేశీ మార్కెట్లలోనూ విశేష ఆదరణ పొందుతోంది. ప్రతి సంవత్సరం రెండు కోట్లకు పైగా వినియోగదారులు క్రాంప్టన్ ఉత్పత్తులను కొనుగోలు చేయడం, ప్రతి రెండు సెకన్లకు ఒక ఫ్యాన్ విక్రయమవడం బ్రాండ్?పై ఉన్న నమ్మకానికి నిదర్శనం.

ఈ సందర్భంగా క్రాంప్టన్ మేనేజింగ్ డైరెక్టర్ , సీఈఓ ప్రోమీత్ ఘోష్ మాట్లాడుతూ, "ప్రపంచంలో నంబర్?--1 సీలింగ్ ఫ్యాన్ బ్రాండ్?గా గుర్తింపు పొందడం మాకు అపార గర్వకారణం. క్రాంప్టన్ 2.0 వ్యూహం ద్వారా ఆర్‌డీ, ఆధునిక తయారీ, నూతన సాంకేతికతల్లో పెట్టుబడులు పెంచుతూ 'మేడ్ ఇన్ ఇండియా' బలాన్ని ప్రపంచానికి చాటుతున్నాం. ఎక్స్-టెక్, న్యూక్లియస్ వంటి ఇన్నోవేషన్ ప్లాట్?ఫారమ్?లతో భవిష్యత్ ఫ్యాన్ టెక్నాలజీలను ముందుగానే అందించేందుకు సిద్ధంగా ఉన్నాం" అన్నారు. 200కు పైగా నిపుణులతో కూడిన ఆర్‌డీ బృందం, వంద కోట్ల రూపాయలకుపైగా వార్షిక పెట్టుబడులతో క్రాంప్టన్ యాంటీ-డస్ట్ టెక్నాలజీ, 360 డిగ్రీల ఎయిర్?ఫ్లో, సైలెంట్ ప్రో వంటి ఆధునిక పరిష్కారాలను వినియోగదారులకు అందిస్తోంది. డిజైన్, పనితీరులో శ్రేష్ఠతకు గుర్తింపుగా గుడ్ డిజైన్ అవార్డు జపాన్ 2024, రెడ్ డాట్ డిజైన్ అవార్డు 2025, జర్మన్ డిజైన్ అవార్డు 2026 వంటి అంతర్జాతీయ పురస్కారాలు దక్కాయి. రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే అర్థవంతమైన ఆవిష్కరణలతో, ప్రపంచ వేదికపై భారతీయ బ్రాండ్?గా గర్వంగా నిలవడమే క్రాంప్టన్ లక్ష్యంగా కొనసాగుతోంది.

## ఫిలిప్స్ హెయిర్ స్టైలింగ్ శ్రేణికి బ్రాండ్ అంబాసిడర్‌గా రషా థడానీ




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : భారతదేశంలో నంబర్ 1 హెయిర్ స్టైలింగ్ బ్రాండ్ అయిన ఫిలిప్స్ ఇండియా, తన హెయిర్ స్టైలింగ్ శ్రేణికి నటి రషా థడానీని బ్రాండ్ అంబాసిడర్?గా నియమించినట్లు ప్రకటించింది. ఈ అనుబంధాన్ని 'డిజైన్డ్ ఫర్ ఇండియన్ హెయిర్' అనే డిజిటల్ ప్రచార చిత్రంతో ఆవిష్కరించింది. భారతీయ వాతావరణం, తేమ, వేడి, విభిన్న జుట్టు రకాల్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఫిలిప్స్ హెయిర్ స్టైలింగ్ సొల్యూషన్స్‌లో హెయిర్ డ్రైయర్, స్ట్రెయిట్‌నర్, స్ట్రెయిటెనింగ్ బ్రష్ , 2-ఇన్-1 ఎయిర్‌స్టైలర్ ఉన్నాయి. ఈ ప్రచారం ద్వారా జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుతూ స్టైలింగ్ చేసే అవసరాన్ని ఫిలిప్స్ హైలైట్ చేస్తోంది. ఫిలిప్స్ వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ విభాగం జాతీయ అధిపతి స్మిత్ శుక్లా మాట్లాడుతూ"భారతీయ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా రూపొందించిన పరిష్కారాలే మా బలం" అన్నారు. రషా థడానీ మాట్లాడుతూ, "ఆరోగ్యకరమైన జుట్టుతో స్టైలింగ్‌ను ప్రోత్సహించే ఫిలిప్స్‌తో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.ఫిలిప్స్ హెయిర్ స్టైలింగ్ శ్రేణి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, నైకా, క్రోమా, రిలయన్స్ డిజిటల్, ప్రముఖ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంది.

## పోతు కూచి 98 వ జయంతి!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కళా ప్రపూర్ణ డాక్టర్ పోతుకూచి సాంబశివరావు గారి 98 వ జయంతి మహోత్సవం మరియు కవిగాయక సమ్మేళనం అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళనం మరియు విశ్వసాహితి సంస్థల సంయుక్త నిర్వాహణలో అశోక నగర్ సంస్కృతి కేంద్రం లో నిర్వహిస్తూ వారు సాహిత్యమునకు చేసిన సేవలను కొనియాడారు

సభకు ముందుగా గోళ్ళమూడి పద్మావతి, మరియు ఎన్వీ రఘువీర్ ప్రతాప్ నిర్వహణలో దాదాపు 30 మంది కవులు, తమ తమ కవిత్వాలను వినిపించి సభను రంజింపజేశారు.

సభకు అధ్యక్షత వహించినటువంటి ఆచార్య డా కడారి సత్యమూర్తి అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళనం యొక్క కార్యకలాపాలను గురించి తన తొలి పలుకులో మాట్లాడినారు. పిదప నేటి నిజం పత్రికా సంపాదకులు బైసా దేవదాసు తమ ఆత్మీయ ప్రసంగం చేస్తూ కవిత్వం అంటే మనిషిని మనిషిని కలిపిదే అని వ్యాఖ్యానించారు. కవులకు కవిత్వ పోటీలు నిర్వహించి 3000 రూపాయలు ఒక్కొక్కటిగా ముగ్గురికి బహుమతి ప్రధానం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య అతిథి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ రాస్తే వచ్చేది కవిత్వం కాదు, వస్తే రాసేదే కవిత్వమని వక్కానించారు. డాక్టర్ పోతుకూచి సాంబశివరావు గారి రచనలపై సమగ్ర పరిశోధనా వ్యాసాలను ఆహ్వానించారు. నూతనంగా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు తీసుకున్న ఎన్వీ రఘువీర్ ప్రతాప్ ఆధ్వర్యంలో మున్ముందు అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ మరియు విశ్వసాహితి సభలన్నీ దిగ్విజంగా జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ టి. గౌరీ శంకర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

### అల్ట్రా-రాపిడ్ ఈసీఎంఓతో బాలిక ప్రాణాలు కాపాడిన కిమ్స్ కడల్స్ వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కిమ్స్ కడల్స్ కొండాపూర్ ఆస్పత్రి పీడియాట్రిక్ ఐసీయూ వైద్య నైపుణ్యంతో మరో విజయం సాధించింది. తీవ్రమైన న్యుమోకోకల్ న్యుమోనియా, ఎంపయెమా, సెప్టిక్ షాక్తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 14 ఏళ్ల బాలికను అల్ట్రా--రాపిడ్ వెనో-వెన్స్ ఈక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (వివి ఏక్మో ) విధానంతో కాపాడారు.

క్లినికల్ డైరెక్టర్ డా. పరాగ్ దేకాటే మాట్లాడుతూ,

బాలిక ఆస్పత్రికి చేరుకున్నప్పుడు వెంటిలేటర్?పై ఉండడంతో పరిస్థితి తీవ్రమైనది. పీడియాట్రిక్ ఐసీయూ బృందం 'స్కూప్-అండ్-రన్' ఎక్మో రిట్రీవల్ విధానాన్ని అత్యవసరంగా అమలు చేసి, ఆసుపత్రిలో చేరిన 50 నిమిషాల్లోనే కాన్యులేషన్ పూర్తి చేసింది.

అడ్వాన్స్?డ్ ఎక్మో సపోర్ట్ ద్వారా, బాలిక ఎనిమిది రోజులపాటు వైద్యుల పర్యవేక్షణలో ఉన్న తర్వాత ఆక్సిజన్ స్థాయిలు, శ్వాసక్రియ క్రమంగా మెరుగై, విజయవంతంగా డీకాన్యులేట్ అయ్యింది. చిన్నపేగు రక్తపోటు (బ్లడ్ బీజోర్) సమస్యను కూడా సర్జరీ ద్వారా సకాలంలో పరిష్కరించబడింది అని తెలిపారు.

డా. పరాగ్ దేకాటే వైద్య బృందం, డా. అవినాష్ రెడ్డి,

డా. కె కల్యాణ్, డా. ఎల్ శ్రీవిద్య, డా. పి వినోద్,

నర్సింగ్, పెర్ఫ్యూషన్, ట్రాన్స్?పోర్ట్, పీడియాట్రిక్ సర్జరీ బృందం డా. యోగానాగ్టంద్ర, డా. మనీషా రెడ్డి, డా. అశీష్ కొడాలి, పాల్గొన్నారు .35 రోజుల తర్వాత బాలిక పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యింది. ఈ విజయంతో కిమ్స్ కడల్స్ కొండాపూర్ మొత్తం 25 ఎక్మో కేసులను విజయవంతంగా పూర్తి చేసిన ప్రఖ్యాతిని సాధించింది.

"తీవ్ర శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతున్న పిల్లలను కాపాడడంలో, అల్ట్రా-రాపిడ్ ఎక్మో , సమన్వయంతో కూడిన రిట్రీవల్ విధానాలు, బలమైన మల్టీస్పెషాలిటీ వైద్య బృందం కీలకం" చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బీఎమ్‌డబ్ల్యూ గోల్ఫ్ కప్ 2026 నేషనల్ క్వాలిఫయర్స్ హైదరాబాద్‌లో ముగింపు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో బీఎమ్‌డబ్ల్యూ గోల్ఫ్ కప్ 2026 నేషనల్ క్వాలిఫయర్స్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. బీఎమ్?డబ్ల్యూ గ్రూప్ ఇండియా అత్యంత ఆసక్తిగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ 16వ ఎడిషన్‌గా దేశంలోని అగ్రశ్రేణి ఔత్సాహిక గోల్ఫ్ పోటీల్లో ఒకటిగా నిలిచింది. చారిత్రాత్మక గోల్కొండ కోట సమీపంలోని హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో జరిగిన ఈ పోటీలకు గోల్ఫ్ ప్రేమికుల నుంచి విశేష స్పందన లభించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ హైదరాబాద్ సెషన్‌లో ప్రతిభావంతులైన ఔత్సాహిక గోల్ఫ్ క్రీడాకారులు తమ నైపుణ్యం, క్రీడా సామర్థ్యం, ఖచ్చితత్వాన్ని ప్రదర్శించారు. ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన శ్రీ హర్ష్ కోపక్క, మోహన్ తాయల్, కృష్ణన్ సి ఉన్ని మరియు డి నితీష్ కుమార్?లు బీఎమ్?డబ్ల్యూ గోల్ఫ్ కప్ 2026 జాతీయ ఫైనల్‌కు అర్హత సాధించారు.

బీఎమ్?డబ్ల్యూ గోల్ఫ్ కప్ 2026 దేశవ్యాప్తంగా హైదరాబాద్, ముంబై, పూణే, అహ్మదాబాద్, ఢిల్లీ, వడోదర, జైపూర్, బెంగళూరు, లక్నో, పాట్నా, కోల్‌కతా మరియు గురుగ్రామ్ నగరాల్లోని ప్రతిష్టాత్మక గోల్ఫ్ కోర్సుల్లో నిర్వహించనున్నారు. ఒమేగా, ఎతిహాద్, టేలర్‌మేడ్, బాలంటైన్స్ మరియు హెచ్ఎస్‌బీసీ వంటి ప్రముఖ బ్రాండ్?ల భాగస్వామ్యం ఈ టోర్నమెంట్‌కు మరింత ప్రతిష్టను తీసుకొచ్చింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఔత్సాహిక గోల్ఫ్ టోర్నమెంట్ సిరీస్‌లలో ఒకటైన బీఎమ్?డబ్ల్యూ గోల్ఫ్ కప్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. ప్రస్తుతం ఇది 40 దేశాల్లో వెయ్యికి పైగా క్వాలిఫయింగ్ టోర్నమెంట్లతో, లక్ష మందికి పైగా గోల్ఫ్ క్రీడాకారుల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయిలో నిర్వహించబడుతోంది. ఈ పోటీల్లో ఏ విభాగంలోనైనా జాతీయ ఫైనల్ విజేతలు ప్రపంచ ఫైనల్‌లో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకునే అవకాశాన్ని పొందనున్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి దేవాలయం 21వ వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 130 - సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లోని శ్రీ పెద్దమ్మ - పోచమ్మ తల్లి దేవాలయం 21వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రజలందరిపై ఉండాలనీ, అమ్మవారికి కృపా కటాక్షాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ రంగారావు, ఏవి. శేషాచారి, గోపాల్ రెడ్డి, బొబ్బ ప్రసాద్, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి,పూర్ణ చంద్రగుప్త, శ్రీనివాస చారి, టిటికె శ్రీనివాస్, ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు కోట్ల నిధులతో స్మశాన వాటిక అభివృద్ధి - కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ఘాట్,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్ స్మశాన వాటిక ను కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోత్ సుజాత నాయక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్ తో కలిసి బుధవారం పరిశీలించారు. అక్కడ కావలసిన మౌలిక సదుపాయాలను అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సుమారు రెండు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి స్మశాన వాటిక అభివృద్ధి చేసింది కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేగోని సుదర్శన్ గౌడ్, రమేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సామాజిక కార్యక్రమాలు అభినందనీయం

## ● కొలను హనుమంత్ రెడ్డి ● విజ్ఞాన్ సుధా పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ముందు ఉండడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో చింతల్ లోని విజ్ఞాన్ సుదా హైస్కూల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఉపయోగపడుతున్నాయన్నారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైసింగ్ తెలంగాణ పేరుతో భారతదేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీసుకెళ్తుంది అన్నారు. విద్యార్థులకు ఉత్తమైన భవిష్యత్తు ఇచ్చే విధంగా విద్యా విధానం రూపొందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ, కంటి, దంత, గుండె, స్త్రీ సంబంధిత వైద్యులు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిరు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దయాకర్, విజ్ఞాన సుధా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ సుధా, లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వినోద్ జాదవ్, గడ్డమీది బాలరాజు, సి హెచ్ నరసింహులు గౌడ్, భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రావణ్ కుమార్, లక్ష్మారెడ్డి, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఎడిషన్ సి.ఎం.కప్‌ను సాధించే దిశగా క్రీడాకారులకు ప్రత్యేక మెళకువలు నేర్పించాలి

### డిఆర్ఓ వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సెకండ్ ఏడిషన్ సి.ఎం. కప్-2025ను సాధించే దిశగా విద్యార్థులకు వివిధ క్రీడా విభాగాల్లో ప్రత్యేక మెళకువలు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి సూచించారు. సెకండ్ ఏడిషన్ సి.ఎం .కప్-2025 నిర్వహణకు సంబంధించి జిల్లా యువజన,క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో మండల స్థాయినుంచి జిల్లా స్థాయివరకు సి.ఎం. కప్ నిర్వహణకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. మండల స్థాయి పోటీలు ఫిబ్రవరి,2, 3వ తేదిల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వివిధ అధికారుల అధ్యక్షతన మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత సి.ఎం. కప్ ఏడిషన్లలో హైదరాబాద్ జిల్లా కప్‌ను సాధించిందని, ఈసారికూడా హ్యాట్రిక్ విజయాన్ని సాధించేందుకు నియమించిన కమిటీ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. పిల్లలు ఏక్కువగా క్రీడల్లో పాల్గొనేవిధంగా రిజిస్ట్రేషన్ సంఖ్యను ఏక్కువగా పెరిగేవిధంగా ప్రత్యేక కృషి చేయాలని విద్యాశాఖ అధికారులను సూచించారు. బల్దియా అదనపు కమీషనర్ (క్రీడలు) హేమలత ప్రసంగిస్తూ రిజిస్ట్రేషన్లే ఈ కార్యక్రమంలో అత్యంత కీలకమైన అంశంఅని,గేమ్స్ ఇన్‌స్ట్రక్టర్లు,కోచ్‌లు,బల్దియా స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్లు,ఫీల్డ్‌స్థాయి సిబ్బంది అందరు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు గరిష్టంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగర వ్యాప్తంగా ఉన్న బల్దియా మైదానాలు,క్రీడా సముదాయాల గుర్తింపు అందుబాటులో ఉన్న వసతుల వినియోగం,పరికరాలను




అందించేందుకు తగిన చొరవ తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా యువజన,క్రీడల అధికారి సుధాకర్ మాట్లాడుతూ మండల,జిల్లా స్థాయిల్లో ఫెడరేషన్ నిబంధనలు,సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పోటీలు క్రమబద్దంగా,కాలపరిమితిలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కప్‌లో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్,కబడ్డీ,ఖో-ఖో,వాలీబాల్,యోగా, క్యారమ్,చెస్ ,కరాటే, బ్యాడ్మింటన్, బేస్‌బాల్, బాస్కేట్‌బాల్,బాక్సింగ్ ,సైక్లింగ్, హ్యాండ్‌బాల్,జూడో,కిక్ బాక్సింగ్, నెట్‌బాల్, స్విమ్మింగ్,రెజ్లింగ్, వూషూ,బాల్ బాడ్మింటన్, జిమ్నాస్టిక్స్,హాకీ, పవర్ లిఫ్టింగ్,స్కేటింగ్, సాఫ్ట్ బాల్, తైక్వాండో, పారా గేమ్స్ పిల్లలకోసం వినోదాత్మక క్రీడలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి పవన్,నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోత్ వేంకటేశ్వర్లు, పాఠశాల విద్యా సహాయ సంచాలకులు శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడల ఆథారిటీ ప్రత్యేక అధికారి సతీష్‌రెడ్డి,అన్ని మండలాల తహసిల్దార్లు,ఫిజిల్ డైరెక్టర్లు,పి.ఈ.టి.లు కోచ్,స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్లు, క్రీడా సంఘా లు,ఒలింపిక్ అసోసియేషన్లు,పి. ఈ.టి.లు,కోచ్‌లు, స్పోర్ట్స్‌క్రీడా సంఘాలు ,ఒలింపిక్ సంఘాలు,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :స్థానిక వివేక్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం చిక్కడపల్లిలోని జనతా పార్కులో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సి. హెచ్. వానీశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా టి. గోపాల్, నర్సింగ్ రావు. కోశాధికారిగా సురేష్ రాజు. సంయుక్త కార్యదర్శిగా దోనేటి సత్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిలుకూరి అఖిలేష్, ఈశ్వర్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే మేనేజింగ్ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, బి.వి. సాయినాథ్, లక్ష్మీ నారాయణలు బాధ్యతలు చేపట్టారు.ప్రమాణ స్వీకారం అనంతరం నూతన కార్యవర్గం తొలి సమావేశాన్ని నిర్వహించింది. రేపు (జనవరి 26న) జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీలో ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కాలనీ అభివృద్ధికి చేపట్టాల్సిన భవిష్యత్తు ప్రణాళికలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన డాక్టర్ నరేష్ గౌడ్, రాజమోహన్, శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కొత్త కార్యవర్గం కాలనీ సమస్యల పరిష్కారానికి, ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నేతృత్వంలో అభివృద్ధి పనులు

ఉప్పల్, జనవరి 28(సూర్య మేజర్ న్యూస్): సుమారు రూ.20 లక్షల వ్యయంతో సరస్వతీ నగర్ కాలనీలోని ఖాళీ స్థలంలో వాకర్స్?కు అనువుగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు స్టోర్ రూమ్ నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తికావడంతో ఈరోజు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్తో కలిసి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానికుల కోరిక మేరకు త్వరలోనే ఇక్కడ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



# అధునాతన వైద్య సేవలను అందరికీ అందించాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఆధునిక టెక్నాలజీతో అధునాతన వైద్య సేవలను అందరికీ అందించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీలో డాక్టర్ ఆర్.వి.అరుణేంద్ర, డాక్టర్ భార్గవిల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "రాఘవి హాస్పిటల్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీతో కూడిన అధునాతన వైద్య సేవలను ప్రజలకు అందిస్తూ మానవసేవయే మాధవసేవగా దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ మాజీ డాక్టర్ రెడ్డి వేణు, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, మక్సూద్ అలీ, సుధీర్, బ్రహ్మానంద చారి తదితరులు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలింపియాడ్ లెవల్-2 ఆకాశమే హద్దుగా చెలరేగిన శ్రీచైతన్య జూబ్లీహిల్స్ విద్యార్థులు



జూబ్లీహిల్స్, మేజర్‌న్యూస్: గత నబంబర్ మాసంలో జరిగిన క్యాట్ ఒలింపియాడ్ లెవల్-2లో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించి, ఆటైనా, పాటైనా, పరీక్షైనా సరిలేరు క్యాట్-2 వ్రాయగా 86 మంది విద్యార్థులు పతకాలు సాధించారు. అందులో 17మంది విద్యార్థులక ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున నగదు బహుమతి, మెడల్, సర్టిఫికెట్ 66 మందికి, నెక్ట్స్ సర్టిఫికెట్-3 సాధించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిరోష విద్యార్థులకు నగదు, పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి వారిని అభినందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాలైన కాంపిటీటివ్ ఎగ్జామ్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు తమ మేధస్సును పెంచుకొని భవిష్యత్‌లో గొప్ప స్థాయిలో నిలబడగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏజిఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, కోఆర్డినేటర్ జయకుమార్, డీన్ బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ రియల్, ఐపిఎల్ ఇన్‌చార్జ్ శ్యామ్, ఒలింపియాడ్ ఇంచార్జ్ మోనిక విద్యార్థులను అభినందించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అన్ని రకాల సర్వీస్ ప్రొవైడర్ల నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం

## నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరాన్ని నేర రహిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ బుధవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అన్ని రకాల సర్వీస్ ప్రొవైడర్ల నోడల్ అధికారులతో కీలక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా టెలికాం,ఇంటర్నేట్,ఫుడ్ డెలివరీ,కొరియర్,రవాణా, అన్ని రకాల సర్వీస్ ప్రొవైడర్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ మాట్లాడుతూ కేసుల ధర్యాప్తులో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, సమాచారం అడిగిన వెంటనే స్పందించేందుకు వీలుగా ప్రతి సంస్థలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా కాకుండా సర్వీస్ ప్రొవైడర్లు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. ఈ-కామర్స్,కొరియర్ సేవల మాటున గంజాయి,మత్తు పదార్థాలు,నిషేధ వస్తువుల రవాణా జరుగుతుందన్న ఆరోపణల నేపథ్యంలో ఆయా సంస్థలు పటిష్టమైన నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు. అనుమానిత పార్శిల్స్‌ను గుర్తించిన వెంటనే పోలీసులకు తగిన సమాచారం అందించాలని, నిబంధనలకు విరుద్ధంగా అసాంఘిక కార్యకలాపాలకు సహకరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ ప్రొవైడర్లలో కొంత మంది క్యాబ్,బైక్ డ్రైవర్లు మహిళలపట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నామని, సర్వీస్ ప్రొవైడర్లు తమ డ్రైవర్లపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. ప్రయాణికులు బుక్ చేసుకున్నప్పుడు,వెళ్ళాల్సిన ప్రదేశం చెప్పిన తర్వాత లేదా డబ్బు చెల్లించిన తర్వాత డ్రైవర్లు రైడ్ క్యాన్సిల్ చేస్తున్నారని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని, ఇలాంటి డ్రైవర్లపై సంస్థలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నగర అదనపు సి.పి.లు ఎం. శ్రీనివాస్, తఫ్సీర్ ఇక్బాల్, శ్వేత, డి.సి.పి. సైబర్ క్రైమ్స్ ఎం. అరవింద్ బాబుతోపాటు జోన్ల డి.సి.పి.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.79.58 లక్షలు

అమీర్ పేట,మేజర్ న్యూస్:బల్కంపేటలోని ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపును దేవాలయ ఆవరణలో నిర్వహించారు.బుధవారం నిర్వహించిన లెక్కింపు కార్యక్రమంలో నవంబర్ 15, 2025 నుంచి జనవరి 28, 2026 వరకు రూ..79.58 లక్షల రూపాయలు ఆదాయంగా వచ్చాయి.ఈ విషయమై ఆలయ ఈఓ టి.శేఖర్ మాట్లాడుతూ హుండీ ఆదాయ వివరాలను వెల్లడించారు.అన్నదానం హుండీ రూ.1.76 లక్షలు,సాధారణ హుండీల నుంచి రూ.77.82 లక్షలు,బంగారం,వెండి కానుకలు హుండీలో వచ్చాయన్నారు. ఆదాయాన్ని దేవాలయ నిర్వహణ,ఆధ్యాత్మిక,ధార్మిక కార్యక్రమాలను జరిపేందుకు వినియోగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ ఆలయ వ్యవస్థాపక చైర్మన్ సాయిబాబా గౌడ్,ట్రస్ట్ బోర్డు సభ్యులు,దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ పి.శ్రీదేవి, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, భక్తులు తదితరులున్నారు.



# సన్మానం!



ముషీరాబాద్మేజర్ న్యూస్: క్షత్రియ సంక్షేమ పరిషత్ మరియు రసధుని పాలకొల్లు సంయుక్త నిర్వహణలో క్షత్రియకల్యాణ మంటపం లో హాస్యానందం నిర్వహించారు. సభా అధ్యక్షులు శ్రీ కొట్టి భాస్కరరావు గారు శ్రీ యర్రం శెట్టి వెంకటరత్నం గారు అహ్వానం పలికారు. ముఖ్య అధితులు శ్రీ వేగెళ్ల రంగరాజుగారు. కాసుమూరి వెంకట కృష్ణంరాజు గారు. చేకూరి సూర్యనారాయణ రాజు గారు.క్షత్రియ పరిషత్ అధ్యక్షులు మరియు గౌరవ అధ్యక్షులు. శ్రీ కే. వి. ఆర్. నరసింహ రావు. అధ్యక్షులు ఛాంబర్ అఫ్ కామర్స్. సతీ కె యు పి ఎస్. శర్మ. కార్యదర్శి. కోసూరి వెంకట సుబ్బరాజు. గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు. వేగిరాజు వెంకట సోమ రాజు. గార్లు కాస్మో క్లబ్ కార్య దర్శి. అధ్యక్షులు హాజరైయ్యారు. శ్రీ మామిడి శెట్టి శ్రీనివాసరావు గారు సమాజం లో హాస్యం ఆవశ్యకత గురించి ప్రశంగించి ప్రేక్షకులను రంజింప చేసారు.అనంతరం ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖపట్నం మరియు హైదరాబాద్ )ఆర్టిస్ట్ ఎం వి సుబ్రహ్మణ్యం. జబర్దస్త్ ప్రకాష్. రాపెటి పుషమి. నక్షత్ర.ల చే కామెడీ స్కిట్స్. బ్రష్ మార్చు. గాలి మార్పు. ఫ్లై ఓవర్. చందా. పెళ్లి చూపులు. ఆర్ టి సి బస్సు. లాయర్. డాక్టర్. చేనల్ ఓపెన్ అయ్యింది. ఒక నెంబర్ కీ ఫోన్ చెయ్యండి. కవిత. రిపోర్టర్. మూడు సార్లు తిన్నారా.వంటివి రసధుని సభ్యులు.కూడా ప్రదర్శించి నవ్వులు పూయించారు. అనంతరం ముఖ్య అధితులు చేతులు మీదుగా కళాకారులు కు శాలువా మరియు మూమెంట్ తో సత్కరించారు.శ్రీ కొట్టి భాస్కరరావు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈమేరకు ఎమ్ వీ ఎస్ ఓ ప్రకటనలో తెలిపారు..

### ఘనంగా గణతంత్ర వేడుకలు: ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు దుప్పట్ల పంపిణీ

#### కార్మికుల సేవలను కొనియాడిన జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ నగర్ కాలనీ డివిజన్ పరిధిలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఫ్రంట్ లైన్ వారియర్స్ (జిహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులను) గౌరవిస్తూ వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. సేవా దృక్పథం: శ్రీ నగర్ కాలనీ డివిజన్ అధ్యక్షురాలు గారపాటి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే రోడ్లను శుభ్రం చేస్తూ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే పారిశుధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించి, చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వారికి బ్లాంకెట్స్ పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గణతంత్ర స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్అ నాయకులు ట్లూరి రామకృష్ణ, గంగరాజు, ప్రేమ్ కుమార్, బంగారు ప్రశాంత్, కైలాష్ నాథ్, శాంతి కుమార్, హరీష్, ఉదయ్, శ్రీధర్, నరేందర్ యాదవ్, ఉమేష్, గాంధీ, యాదగిరి, రాజేష్, హరి గౌడ్, సాయి కిరణ్, సుధా రాణి, సాయి రాణి, శ్రీలక్ష్మి, కాంతి రేఖ, పావని, భాస్కర్ రెడ్డి, విశ్వక్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికలపై బిజెపి అధిష్టానం దిశా నిర్దేశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికల మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మహారాష్ట్ర మంత్రి అండ్ ఎన్నికల ఇన్?చార్జ్ అశీష్ షెలార్, రాజస్థాన్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అండ్ కో-ఇన్?చార్జ్ అశోక్ పర్ణామి, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇన్?చార్జ్ అభయ్ పాటిల్, బిజెపి సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఇతర నాయకులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహం, అలాగే పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కమిటీ దిశానిర్దేశం చేసింది.

# జైహో జైహో హిందూ ముస్లిం ఎక్ హో

## జైహో జైహో సబ్ హిందూస్థాని ఏక్ హో



హైదరాబాద్, మేజర్?న్యూస్ : జైభారత్ మూమెంట్ ఆధ్వర్యంలో జైహో కార్యక్రమం విజయవాడ గాంధీ నగర్ లోని తోలేటి కన్సల్టెంట్స్ హాల్లో జరిగింది, జైహో పట్టణ అధ్యక్షులు సత్యవతి అధ్యక్షతన జైభారత్ నాయకులు ఖదిజ్ఞాసి శ్రీనివాస్ పిట్ల ముఖ్య వక్తగా ప్రసంగించారు, హీందూ ముస్లిం ఐక్యత కోసం అందరూ కృషి చేయాలని రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫాకుల్లా ఖాన్ త్యాగాలను స్మరించుకుంటూ గాంధీ స్వాతంత్ర్య, సమరయోధులు కోరుకున్న భారత దేశాన్ని ఆశయాలని సాధించడానికి కృషి చేయాలని, ఒకరికి ఒకరు సహకరించాల్సిందిగా కోరారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్ దేశంలోని అన్ని మతాల వారు సోదరభావంతో జీవించాలని ఎవరి మతాన్ని వారు అవలంబిస్తూ ఇతర మతాలను గౌరవించుకుంటూ సోదర భావంతో జీవించాలని సూచించారు,వీర బ్రహ్మం గారు చూపిన మతసామరస్యం దారిలో మనం అందరం కలిసి నడవాలని తెలిపారు. మాకు విలైనంతవరకు జైభారత్ కు ఎంత సహాయం చేయాలో చేస్తానని అన్నారు. ఖదిజ్ఞాసి రాజమణి మత సామరస్యం తో జీవిస్తూ అందరూ కలసి ఐక్య మత్యంతో జీవిస్తామని మహాత్మా గాంధీజీ స్వాతంత్ర్య సమరయోధులతో చేయించిన శాంతి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి మరీదు ప్రసాద్,చంద్రశేఖర్,టి ప్రసాద్ యాదవ్, ఎస్ కే భాష, పలువురు పెద్దలు పలు సంఘాల నాయకులు హాజరయ్యారు.

# వంశీ కథలు



కథలు పుస్తకం పరిచయ సభ డా. కే వీ కార్యాలయంలో జరిగింది. డా. కే వీ రమణా చారి ( తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారు) వంశీ కథలు - పుస్తకాన్ని ఆవిష్కరించారు.సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు సాహితీవెత్త సుధామ వంశీ రామరాజు వ్యాఖ్యాన ప్రవీణ పెద్దూరి వెంకట దాసు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఏ సీ గార్డ్స్( మాసబ్ టాంక్) లో ఈ కార్య క్రమం జరిగింది;**ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

### 12న శిల్పారామం ఎక్స్‌పో! : బెల్లం మాధవి




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సౌజన్యంతో ఫిబ్రవరి 12న ఉమెన్ ఎంట్రెప్రెన్యూయర్ ఎగ్జిబిషన్ ను సావిత్రీబాయి పూలే అసోసియేషన్ నిర్వహిస్తుంది.ఫిబ్రవరి 12 నుండి 19వరకు ఉదయం 10గం.ల నుండి రాత్రి 9గం.ల వరకు ఈ ఎగ్జిబిషన్ ఉంటుందని నిర్వాహకురాలు బెల్లం మాధవి ఓ ప్రకటనలో తెలిపారు.

# ఘనగా ఎలక్ట్రీషన్ డే వేడుకలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్క్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మియాపూర్ చౌరస్తాలోని సుధాకర్ వైర్స్ అండ్ కేబుల్స్ పివిసి వారి సహకారంతో ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ జయంతిని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిసన్ బల్బును కనిపెట్టారని, దీంతో ప్రయివేటు ఎలక్ట్రికల్ కార్మికులు ఆ బల్బుని వెలిగించే పని చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వృత్తి పరంగా గుర్తింపు కోసం ఐక్యతను తెలియజేయట కోసం ఈ ఎలక్ట్రిషన్ డేను ప్రతి ఏడాదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రయివేటు ఎలక్ట్రిషన్లు గుర్తింపు లేక చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఎలక్ట్రిషియన్ వైర్ మాన్ తీసుకోవాలని కోరారు. ప్రమాదాలను కూడా అరికట్టవచ్చని తెలిపారు. ఎలక్ట్రీషియన్ దినోత్సవం ముఖ్య అంశాలు: 1986లో, ఆండ్రీ-మేరీ ఆంపియర్ మరణించిన 150 ఏళ్ల తర్వాత, ఫ్రెంచ్ మరియు పోలిష్ ఎలక్ట్రీషియన్ల చొరవతో ఈ దినోత్సవం ప్రారంభమైంది. ఉద్దేశ్యం: ఇళ్లలో, పరిశ్రమలలో విద్యుత్ భద్రత మరియు సమర్థవంతమైన నిర్వహణకు కృషి చేసే ఎలక్ట్రీషియన్ల సేవలను గౌరవించడం. 1880 జనవరి 27వ తేదీన థామస్ అల్వా ఎడిషన్స్ పేటెంట్ హక్కులు పొందిన సందర్భంగా సౌత్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే గత పది సంవత్సరాల నుండి జనవరి 27వ తేదీ ఎలక్ట్రిషన్ డే గా జరుపుకోవడం జరుగుతుందిఎలక్ట్రీషియన్లు వైరింగ్, ఇన్‌స్టాలేషన్, కరెంట్ లీకేజ్, షార్ట్ సర్క్యూట్ మరమ్మతులు వంటి ప్రమాదకరమైన పనులను సురక్షితంగా నిర్వహిస్తారు. ఎలక్ట్రీషియన్ల కృషిని ప్రోత్సహిస్తాయి. ఈ దినోత్సవం ఎలక్ట్రీషియన్ల నైపుణ్యాన్ని మరియు మన దైనందిన జీవితాన్ని వెలుగుమయం చేయడంలో వారి పాత్రను గుర్తుచేస్తుంది. ఎలక్ట్రీషియన్ అనగా వైర్లను, స్విచులను బిగించటం ద్వారా లైట్లు, అవుట్‌లెట్లను సక్రమంగా పనిచేసేలా చేసే ఒక వ్యక్తి. కొంతమంది ఎలక్ట్రిసీయన్లు నిర్మాణంలోపనిచేస్తారు. విద్యుత్ పరికరాలు ఇళ్ళు, ఫ్యాక్టరీలు, వ్యాపారాలు భవంతుల్లో విద్యుత్ పరికరాలు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, పవర్, లైటింగ్, కమ్యూనికేషన్ లు కంట్రోల్ సిస్టమ్ లను ఇన్ స్టాల్ చేయడం, రిపేర్ చేయడం మెయింటైన్ చేయడం కొరకు ఎలక్ట్రీషియన్ లు పనిచేస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేమల బెనర్జీ. తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి సి రెడ్డి. శ్రీనివాస్ గౌడ్. రాజ్ మహారాజ్. ఏ. మహేందర్. వి పెద్ద పుల్లారావు. శేరిలింగంపల్లి అధ్యక్షులు ఉదయభాస్కర్. హరీష్ గౌడ్. రాబర్ట్. డానియల్. సాయిలు. కంపెనీ ప్రతినిధులు ఉపేందర్. కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు బోల్తా విద్యార్థులు సేఫ్..

- విద్యార్థులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం
- ఫిట్‌నెస్‌లేని బస్సుల వల్లే తరచూ స్కూల్ బస్ ప్రమాదాలు
- ఆర్టిఏ అధికారుల నిర్లక్ష్యంతో స్కూల్ బస్సు ప్రమాదాలు





మొయినాబాద్ మేజర్ న్యూస్( జనవరి 28 ) స్కూల్ బస్ బోల్తా పడి పలువురు విద్యార్థులకు గాయాలైన సంఘటన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మృగవని పార్కు వద్ద చోటుచేసుకుంది హైదరాబాద్ బీజాపూర్ హైవే పై స్కూల్ బస్ బోల్తా పడిందన్న విషయం తెలుసుకున్న ఫ్యూచర్ సిటీ డిసిపి యోగేష్ గౌతమ్ మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు బస్సులో ఉన్న విద్యార్థులను వాహనదారుల సహాయంతో అందరినీ బస్సులో నుండి బయటకి తీసి గాయపడిన వారిని సమీపంలోని సాదన్ ఆసుపత్రికి తరలించారు బస్సులో ఉన్న విద్యార్థులు ఒక్కసారిగా బస్సు బోల్తా పడడంతో ఉలికిపడి భయభ్రాంతులకు గురై రోదించడం మొదలు పెట్టారని ప్రత్యక్ష సాక్షులు వివరించారు ఈ సందర్భంగా డిసిపి యోగేష్ గౌతం మాట్లాడుతూ గండిపేట్ మండల్ జిహెచ్ఎంసి పరిధిలోని బండ్లగూడ జాగీర్ లో గల హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ స్కూల్ అన్యువల్ డే ఫంక్షన్ ఉండడంతో విద్యార్థులు డాన్స్ ప్రాక్టీస్ కొరకు టి జి 07 వి 29 35 నెంబర్ గల స్కూల్ బస్లో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజిత్ నగర్ చౌరస్తాలో గల చాందిని గార్డెన్ వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలో గల మృగవాని పార్కు వద్ద కు రాగానే బస్సు వెంకటయ్యర్ పుంషర్ కావడంతో రోడ్డు మధ్యలో డివైడర్ పై ఉన్న స్తంభాన్ని వేగంతో బస్సు ఢీకొట్టడంతో బస్సు ముందు భాగంలో ఉన్న రెండు టైర్స్ కనెక్టింగ్ రాడ్ తో సహా ఊడిపోవడంతో బస్సు బోల్తా పడిందన్నారు బస్సు బోల్తా పడినప్పుడు బస్సులో 25 మంది విద్యార్థులు ఒక స్కూల్ ఆయమ్మ డ్రైవర్ ఉన్నారు విద్యార్థుల్లో సుమారు 15 మందికి చిన్నచిన్న స్వల్ప గాయాలు కావడంతో సమీపంలోని సాధన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించామని తెలిపారు ఏది ఏమైనా విద్యార్థులకు పెను ప్రమాదమే తప్పిందని ఆయన అభిప్రాయపడ్డారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు ప్రమాదం కారణంగా హైదరాబాద్ బీజాపూర్ హైవే పై భారీ ట్రాఫిక్ జామ్ అయింది

విద్యార్థులకు పెను ప్రమాదమే తప్పింది.... చేవెళ్ల ఇన్చార్జ్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి.



మృగవని పార్క్ వద్ద స్కూల్ బస్ పల్టీ కొట్టిన విషయం తెలుసుకున్న చేవెళ్ల ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు విద్యార్థులకు ఎవరికైనా ఏమైనా ప్రమాదం జరిగిందా అన్న విషయాన్ని అక్కడున్న పోలీసులను ప్రత్యక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు ఎవరికి ఎలాంటి పెను ప్రమాదం జరగలేదు బస్సులో ఉన్న కొందరు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయని తెలుసుకొని వారు ఊపిరి పీల్చుకున్నారు ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏదిఏమైనా విద్యార్థులకు పెను ప్రమాదమే తప్పిందన్నారు ముఖ్యంగా పాఠశాల యాజమాన్యాలు బస్సులను ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ అనుభవమున్న డ్రైవర్లను తీసుకోవాలన్నారు

పాఠశాల యాజమాన్యాలకు ఫీజుల మీద ఉన్న శ్రద్ధ పిల్లల బాధ్యత లేదు ముఖ్యంగా ఆర్టిఏ అధికారులు ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులకు ఎలా అనుమతిస్తున్నారు . ఇలాంటి సంఘటన జరిగినప్పుడు పాఠశాల యాజమాన్యాలపై ఆర్టిఏ అధికారులపై కేసు నమోదు చేయాలి ఈరోజు పిల్లలకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు లేకపోతే ఏమైనా పెను ప్రమాదం జరిగి ఉంటే ఎవరిది బాధ్యత దీని ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల యాజమాన్యంపై ఆర్టిఏ అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకోవాలి జరిగిన సంఘటన నా కళ్ళముందే జరిగింది నేను ఉల్లికిపడ్డ బస్సులో ఉన్న పిల్లలు ఎంత భయభ్రాంతులకు గురయ్యారు నా కళ్ళతో చూశాను కచ్చితంగా పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్నారు ఆ కారణంగానే ఈరోజు బస్ బోల్తా పడింది.



## అందాల నటి ప్రియాంక మోహన్‌తో కలిసి...

## 4 కొత్త స్టోర్‌లను ప్రారంభించిన కుషల్స్ ఫ్యాషన్ జ్యువెలరీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ మరియు వెండి ఆభరణాల బ్రాండ్ అయిన కుషల్స్, నేడు హైదరాబాద్‌లో 4 కొత్త స్టోర్‌లను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బ్రాండ్ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. కొండాపూర్ స్టోర్‌లో భారీ ప్రారంభోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ఆకర్షణను మరియు ఉత్సాహాన్ని జోడిస్తూ, ఈ వేడుకలో ప్రముఖ దక్షిణ భారత అందాల నటి మరియు దక్షిణ భారతదేశం కోసం కుషల్స్ యొక్క కొత్త బ్రాండ్ అంబాసిడర్ ప్రియాంక మోహన్ హాజరయ్యారు. కొత్తగా ప్రారంభించబడిన ప్రతి స్టోర్ సుమారు 1300 చదరపు అడుగుల నుండి 1700 చదరపు అడుగుల వరకు విస్తరించి, ఆత్మీయ, లీనమయ్యే, ఉన్నతమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఐదు వేలకు పైగా జాగ్రత్తగా రూపొందించిన డిజైన్లతో, ఈ స్టోర్ లు వేడుక నుండి సొగసైన వర్క్ వేర్ , అద్భుతమైన పెళ్లి సెట్లు మరియు రోజువారీ నిత్యావసరాలు వరకు విస్తృతమైన ఆభరణాలను ప్రదర్శిస్తాయి. యాంటిక్, కుందన్, జిర్కాన్, టెంపుల్ మరియు స్టెర్లింగ్ సిల్వర్ ఆభరణాలతో సహా విభిన్న శ్రేణి డిజైన్లను వినియోగదారులు అన్వేషించవచ్చు. నెక్లెస్‌లు, చెవిరింగ్ లు , ఫింగర్ రింగ్‌లు, బ్రాస్‌లెట్‌లు, కడియాలు, కడాలు, మాంగ్ టికాలు మరియు బ్రోచెస్‌ల యొక్క వైవిధ్యమైన ఎంపికతో సహా విస్తృత శ్రేణి అభిరుచులు , ప్రాధాన్యతలకు అనుగుణంగా కుషల్స్ ఆభరణాలు అందిస్తుంది-సాంప్రదాయ భారతీయ సౌందర్యశాస్త్రం , సమకాలీన ఫ్యాషన్ ఎంపికలకు అనుగుణంగా వీటిని రూపొందించారు. ఈ విస్తరణ గురించి కుషల్స్ ఫ్యాషన్ జ్యువెలరీ మార్కెటింగ్ డైరెక్టర్ అంకిత్ గులేచా మాట్లాడుతూ, “ఫ్యాషన్ పరంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్, హైదరాబాద్. ఇక్కడి వినియోగదారులు ఫ్యాషన్ మరియు ఆభరణాలలోని సరికొత్త పోకడల గురించి పూర్తి అవగాహన కలిగి ఉంటారన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నటి ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, “కుషల్స్ ఆభరణాలు సంప్రదాయం, ఆధునిక డిజైన్‌ను అందంగా సమతుల్యం చేస్తాయి. ఈ కలెక్షన్లు ఆకర్షణీయమైనవి, వైవిధ్యతతో కూడి ఉన్నవి. పండుగ వేడుకలకైనా లేదా సాధారణ రోజు అయినా స్టైల్ చేయడానికి అత్యంత సులభమైనవి. వ్యక్తిగతంగా నేను ధరించడానికి ఇష్టపడే బ్రాండ్ ఇది. హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగం కావడం మరియు కుషల్స్ తమ వినియోగదారులకు ఇంత విస్తృత శ్రేణిలో ఆలోచనాత్మకంగా రూపొందించిన ఆభరణాలను తీసుకురావడం చూడటం నాకు సంతోషంగా ఉంది” అని అన్నారు. నల్లగండ్ల, కూకట్‌పల్లి, లేక్‌షోర్ వై జంక్షన్ మాల్ మరియు కొండాపూర్‌లోని మా కొత్త హైదరాబాద్ స్టోర్‌లను సందర్శించి తాజా కలెక్షన్‌లను అన్వేషించవచ్చని తెలిపారు.

## మైసిగండి ఆలయహుండీకి రూ. 11,03,556ల ఆదాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 28): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయశాఖ రంగారెడ్డి జిల్లా తూర్పు విభాగ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ హాజరై హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గడిచిన 59 రోజులకుగాను భక్తుల నుండి అమ్మవారి హుండీకి 11లక్షల మూడువేల ఐదువందల యాబది ఆరు రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఫౌండర్‌ట్రస్టీ, కార్యనిర్వాహణాధికారిణిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్, ఆలయ నిర్వాహకులు ఆర్.పి భాస్కర్, అరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాధారం యాదగిరిగౌడ్, అర్చక ఉద్యోగులు బి. చంద్రయ్య, పాలకూర్ల కృష్ణ, జి. రాములు, శ్రీనివాసులు, పత్యనాయక్, హర్షవర్ధన్, వెంకటేష్, బీబిచారి, శ్రీను, అన్నపూర్ణ సేవా ట్రస్ట్, కెనరా బ్యాంకు, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ని కలిసిన వెంకట్‌రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్

ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(జనవరి 28):తెలంగాన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ని వెంకట్‌రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రమేష్‌నాయక్ బుధవారం ప్రత్యేకంగా కలుసుకున్నారు. వికారబాద్‌లోని ఆయన నివాసంలో సర్పంచ్ రమేష్‌నాయక్ తన అనుచరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా స్పీక ర్ ఎంతో ఆప్యాయతను చూపించారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని, అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజా సేవలో ప్రజల మన్ననలు పొందాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం స్పీకర్‌ను శాలువాలతో సత్కరించి గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని అందించినట్లు తెలిపారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సర్పంచ్ సోనీ నరసింహ

ఊరుకొండ మేజర్ న్యూస్ (జనవరి 28) పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గ్రామ సర్పంచ్ సోనీ నరసింహ అన్నారు.